ఒప్పంద కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర -విజయనగరం: ఒప్పంద కార్మికులకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనం అమలు చేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లాస్థాయి కనీస వేతన కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ చాంబర్లో నిర్వహించిన జిల్లాస్థాయి కనీస వేతన కమిటీ సమావేశంలో జూలై 2025 నుండి జూన్ 2026 సంవత్సరం వరకు చెల్లించవలసిన కనీస వేతనాన్ని కమిటీలో నిర్ణయించారు. గ్రామీణ ప్రాంతాలలో అన్ స్కిల్డ్ కార్మికులకు కనీస వేతనం 510 రూపాయలు నుండి స్కిల్డ్ లేబర్ కు 526 వరకు, పట్టణ ప్రాంతాలలో అన్ స్కిల్డ్ కార్మికులకు కనీస వేతనం 910 రూపాయలు నుండి స్కిల్డ్ లేబర్ కు 950 రూపాయలు వరకు చెల్లించుటకు కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. నిర్ణయించిన దరుల ప్రకారం ఒప్పంద కార్మికులకు వేతనాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు రోడ్డు భవనాల శాఖ ఎస్ ఇ కాంతిమతి, సిపిఓ పి బాలాజీ, కార్మిక శాఖ ఉప కార్మిక కమిషనర్ ఎస్ డి వి ప్రసాద్ రావు పాల్గొన్నారు.

కొత్త ప్లాన్ వద్దు.. పాత ప్లానే ముద్దు

విఎంఆర్డీ మాస్టర్ ప్లాన్ పై గుణుపూరుపేట రైతుల ఆందోళన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: కొత్తప్లాన్ వద్దని పాత ప్లానే ముద్దనిడెంకాడ మండలం గుణుపూరుపేట రైతులు సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు.విఎంఆర్ డి మాస్టర్ ప్లాన్ 2041 ప్రకారం తమ గ్రామంలో కొండ రాజు చెరువు కింద ఆయుకట్టు రైతులు భూములు కోల్పోతున్నారన్నారు.పాత మాస్టర్ ప్లాన్ కు రైతులు నుంచి ఎలాంటి వ్యతిరేకత లేదని. కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం గత ప్రభుత్వం హయాంలో ఈ ప్లాన్ మార్చడం జరిగిందన్నారు. ఈ మాస్టర్ ప్లాన్ కు గ్రామ రైతు లంతా వ్యతిరేకంగా ఉన్నారన్నారు. దీని వల్ల గ్రామంలో ఒక్క సెంటు వ్యవసాయ భూమి మిగలదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.పాత ప్లాన్ ప్రకారం విఎంఆర్డీ మాస్టర్ ప్లాన్ ఉండాలని, లేని పక్షంలో రైతులకు ఆత్మ హత్యలే శరణ్యమని ఎదుట వాపోయారు.నిరసన అనంతం కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.

తల్లిపాలు ప్రాముఖ్యత పై సిడిపిఓ కార్యక్రమానికి విశేష స్పందన

విశాలాంధ్ర-బొబ్బిలి : తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి జాగాన విజయలక్ష్మి ఆధ్వర్యంలో పట్టణ మరియు మండల పరిధిలో వలు సెంటర్లో అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాలు ప్రాముఖ్యత పై కార్యకర్తలు ఆయాలు, చేపట్టిన అవగాహన సదస్సు కు తల్లుల నుండి విశేష స్పందన లభించింది.పక్కి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం హాజరైతిని. గర్భిణీ స్త్రీలు పాలిచ్చే తల్లులు బిడ్డ పుట్టిన వెంటనే పాలు ఇవ్వడం వలన బిడ్డకు కలుగు లాభాల గురించి.అలాగే బిడ్డకు పాలు ఇవ్వని ఎడల తల్లికి కలుగు నష్టాలు.బ్రెస్ట్ క్యాన్సర్ రావడం. బిడ్డకు బిడ్డకు మధ్య వ్యవధి ఉండదు వెంటనే గర్భం వచ్చే అవకాశాలు ఎక్కువ ఉంటాయి. గర్భసంచి యధా స్థితిలో రాదు దానివలన పొట్ట పెద్దగా కనిపిస్తుంది.తల్లి బిడ్డల మధ్య అనుబంధం తక్కువ ఉంటుంది . డబ్బులు ఎక్కువ ఖర్చు అవుతాయి అనే మొదలగు విషయాల గురించి చెప్పటమైనది. ఈరోజు 5 మంది గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు సెక్టార్ సూపర్వైజర్ వై రాజు.స్కూల్ టీచర్ శ్రీదేవి . హెచ్ఎం . మహిళా పోలీసుల ఇద్దరు. ఏఎన్ఎంస్.ఆశాలు. ఎం ఎం ఎల్ హెచ్ పి. అంగన్వాడి కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు. అలాగే రాచెరువు వలస అంగన్వాడీ కేంద్రంలో సమావేశం అవగాహన ర్యాలీ సూపర్వైజర్ పద్మ సమక్షంలో కోమటిపల్లి గ్రామంలో సూపర్వైజర్ ప్రభావతి ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు రెడ్డి ఈశ్వరమ్మ, వెలమల మంగమ్మ, వాకాడ ఇందిర, ఆధ్వర్యంలో తల్లిపాల అవగాహన కార్యక్రమం చేపట్టారు. మెట్టవలస గ్రామంలో సెక్టార్ సూపర్వైజర్ ఎం సుబ్బలక్ష్మి సమావేశం .

స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం: ఆగష్టు 15వ తేదీన నిర్వహించే 79వ భారత దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలిపారు. స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాకు చెందిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జాతీయ జెండా ఆవిష్కరణ గావిస్తారని తెలియజేశారు. వేదిక ఏర్పాట్లు, పెరేడ్ నిర్వహణ, స్టాల్స్ ఏర్పాటు, శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర ఏర్పాట్లు సంబంధిత శాఖలు పూర్తి చేయాలన్నారు. పారిశుధ్యం నిర్వహణ, మంచినీరు ఏర్పాటు చేయాలని తెలిపారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అందించే ప్రతిభ పురస్కారాలకు చక్కని పనితీరు కనబరిచిన ఉద్యోగులను మాత్రమే సిఫార్సు చేయాలని అ ది, కా ం ు ల న ు ఆదేశించారు. వివిధ శాఖల శకటాలను ప్రభుత్వ పథకాలు ప్రజలకు అర్థమయ్యే రీతిలో రూపొందించాలని తెలియజేశారు. శకటాల నమూనాలకు జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ ఆమోదం తీసుకోవాలన్నారు. వివిధ శాఖలకు అప్పగించిన పనులను సక్రమంగా పూర్తి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్ మూర్తి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా కల్వర్టు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: నగరంలో పలుచోట్ల కల్వర్టులు ప్రమాదంగా కనబడుతున్నాయి. వాటి పైనుంచే వాహనాలు, పాదచారులు రాకపోకలు సాగిస్తున్నారు. ఈక్రమంలో కొన్ని సార్లు పలకలు విరిగి, కాలువల్లో పడుతున్నారు. స్థానిక 15వ డివిజన్లో పరిధిలోని యాత వీధి కాలువపై ఉన్న పలకలు ధ్వంసమయ్యాయి. ఏ క్షణమైనా కుప్పకూలేలా ఉన్నాయి. పిర్యాదు చేసినా అధి కారులు పట్టించుకోవడం లేదని అక్కడివారు చెబుతున్నారు. పరిశీలించి, తగిన చర్యలు

ఎమ్మెల్యే అధితి గజపతి విజయలక్ష్మి కు వినతి

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: స్థానికులు పలు సమస్యలను సోమవారం ఎమ్మెల్యే అధితి గజపతికి దృష్టికి తెచ్చారు. 42వ డివిజన్ కామాక్షినగర్ లో లోవోల్టేజ్ సమస్య పరిష్కరించాలని, కామాక్షి నగర్ చైతన్య స్కూల్ జోన్ వద్ద అలాగే అయ్యన్నపేట జంక్షన్ వద్ద స్పీడ్ బ్రేకర్లు వేయాలని, అయ్యన్నపేట చెరువు వద్దనున్న మున్సిపల్ కార్పొరేషన్ వాకింగ్ ట్రాక్ లో(పార్క్) వ్యాయమ పరికరాలు, పిల్లలు ఆడుకునే పరికరాలు సమ కూర్చాలని, వాకింగ్ ట్రాక్ కు వీవీజీ రాజు వాకింగ్ ట్రాక్ గాని వాకర్స్ ఉద్యమకారులు జె.ఎల్.తోషిని వాల్ పేరు పెట్టమని విజయనగరం ఎమ్మెల్యే అధితికి విజయనగరం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు, అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ వ్యవస్థాపకులు త్యాడ రామకృష్ణారావు(బాలు)& జనసేన పార్టీ యువ నాయకులు లాలిశెట్టి రవితేజ వినతిపత్రం సమర్పించారు.

సోంపురం జెడ్పీ హైస్కూల్ సందర్శన

ఎంఈఓ బాల భాస్కరరావు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని సోంపురం జిల్లా పరిషత్ హైస్కూలును మండల విద్యాశాఖాధికారి పి.బాల భాస్కరరావు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాటశాల ప్రధానోపాధ్యాయులు బి.పి.ఏ రాజు తో కలసి పాఠశాల పరిసరాలు, ప్రార్థన, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్స్ మొదలగునవి పరిశీలించారు. అనంతరం 4వ తరగతి విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీషు, చదివించడం రాయించడం, చతుర్విధ ప్రక్రియలు చేయించడం, విద్యార్థుల హోమ్ వర్క్ను పరిశీలించారు. అలాగే 10వ తరగతి విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిపాలు పిల్లలకు ఆరోగ్యకరం : సిడిపిఓ ఆరుద్ర

విశాలాంధ్ర-గుర్ల: తల్లిపాలు తాగడంవల్ల పిల్లలు ఎంతో ఆరోగ్య కరంగా ఉంటారని సిడిపిఓ ఆరుద్ర అన్నారు. ప్రపంచ తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా సోమవారం పాలవలస గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు తల్లిపాలు విధంగా పట్టాలని దానివల్ల ఎలాంటి ఆరోగ్య సమస్య రానీయకుండా. తల్లిపాలే కాపాడితే అని తెలిపారు. ముఖ్యంగా ప్రతి బాలింత మురిపాలు పిల్లలకి ఇవ్వాలని దానివల్ల పిల్లలు చురుగ్గా ఆరోగ్యంగా పెరుగుతారని అన్నారు. ప్రతిరోజు తల్లి,బిడ్డ శుభ్రంగా ఉండటం ఎంతో అవసరం అన్నారు ఈ కార్యక్రమం ఈనెల 7వ తేదీ వరకు మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ శకుంతల, పద్మ, అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎం, ఆశ, తదితరు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సమస్యలను తక్షణం నెరవేర్చాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్

విశాలాంధ్ర-గజపతినగరం : గజపతినగరంలోని బైరిపురం ఆటో స్టాండ్ లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పురం అప్పారావు ఆధ్వర్యంలో సోమవారం మోటార్ ఆటో డ్రైవర్ల యూనియన్ ప్రతినిధులతో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడుతూ అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే ఆటో మోటార్ వాహనాలు ఫిట్నెస్, ఎఫ్ సి ఓ లు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేయాలని నేటి ప్రభుత్వం 2024 ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రమాదాల నివారణ పేరుతో ఏడు సంవత్సరాలు జైలు శిక్ష పది లక్షల జరిమానా మోటార్ యాక్ట్ చట్టం 1,2 లను వెంటనే రద్దు చేయాలని తగు డిమాండ్ల తో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు లక్ష్మణ, రమణ, నారాయణ రావు, అప్పలనాయుడు, కృష్ణ పాల్గొన్నారు.

గంజాయి కేసులో ప్రధాన నిందితుడు అరెస్టు

కేరళలో పట్టుకుని ఎస్ కోటకు తీసుకువచ్చిన పోలీసులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : డిసెంబర్ 2024లో జరిగిన 117 కేజీల గంజాయి రవాణా కేసులో కీలక నిందితుడైన కేరళకు చెందిన వ్యక్తిని ఎస్ కోట పోలీసులు అరెస్టు చేసినట్టు శృంగవరపుకోట సర్కిల్ ఇనస్పెక్టర్ నారాయణ మూర్తి ఒప్రకటనలో తెలిపారు. సీ. ఐ తెలిపిన వివరాల ప్రకారం 2024 సంవత్సరం డిసెంబర్లో కేరళకు చెందిన బోలోరో వాహనం మరియు ఇద్దరు వ్యక్తులతో పాటు భారీగా గంజాయి పట్టుబడిన ఘటనలో, గంజాయిని రవాణాకు పంపించిన వ్యక్తి ఎ1 గా ఉన్న శ్రీజిత్ అలియాస్ రామ్ ను , కేరళ రాష్ట్రం, త్రిసూర్ జిల్లా, ముండప్పుల్లీవీడు ప్రాంతం లో పోలీస్ బృందం అరెస్టు చేసి అక్కడ కోర్టులో ప్రవేశపెట్టి అక్కడి కోర్టు ఆదేశాల మేరకు సోమవారం ఎస్ కోటకు తీసుకువచ్చి స్థానిక కోర్టులో ప్రవేశపెట్టి, అనంతరం నిందితుడిని సెంట్రల్ జైలుకు తరలించామని తెలిపారు. గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాల సరఫరాలో భాగమయ్యే వారి పై దేశ విదేశాలలో ఎక్కడ ఉన్నా చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. నేరంలో భాగస్వాములపై నిఘా పెంచామని, ఎంతటి వారైనా తప్పించుకోలేరని స్పష్టం చేశారు. నిషేధిత గంజాయి రవాణాలో భాగస్వామ్య అయి యువత భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని హితవు పలుకారు.

సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్లు లేక ప్రజల ఇక్కట్లు

- పనులు ఆన్లైన్లో జరగకా అల్లాడిపోతున్న ప్రజలు
- సిగ్నల్ లేక మోరాయిస్తున్న కంప్యూటర్లు
- పట్టించుకోని పాలకులు, అధికారులు

విశాలాంధ్ర-మెరకముడిదాం: ప్రజలు ముంగిటకే సంక్షేమ పథకాలు, సేవలు అందించాలన్న ఉద్దేశంతో గత వైసీపీ ప్రభుత్వం సచివాలయం వ్యవస్థను ఏర్పాటు చేస్తూ సిబ్బందిని కూడా నియమించింది. అందులో భాగంగా మెరకముడిదాం మండలానికి 29 పంచాయతీలుకు గాను 18 సచివాలయాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే గత కొద్ది రోజులు క్రితం సచివాలయం సిబ్బందికి బదిలీలు కావటంతో వారి స్థానాల్లో సిబ్బంది నియామకాలు జరగకపోవటంతో మండల ప్రజలు అసౌకర్యాలకు గురవు తున్నారు. ముఖ్యంగా మెరకముడిదాం మండలంలో ఉన్న సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్లు లేక ప్రజలు నానా ఇక్కట్లు గురవుతున్నారు. దీనికి తోడు కంప్యూటర్లకు సిగ్నల్ లేక మొరాయించటంతో నానా అవస్థలకు గురి కావా ల్సిన పరిస్థితి నెలకొంది.సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ నియామకం అన్నది ముఖ్యం. ఎందుకంటే కుల, ఆదాయ, ధ్రువపత్రాలు, సూపర్ సిక్స్ పథకాలకు ఆన్ లైన్ చేయా లన్నా, పథకాలుకు సంభందించి తప్పులును సరిదిద్దు కోవాలన్నా డిజిటల్ అసిస్టెంట్ అవసరం. రెండు, మూడు మినహా ఏ సచివాల యంకు వెళ్లినా డిజిటల్ అసిస్టెంట్ లేకపోవటం ప్రజలు పడుతున్న బాధలు వర్ణనాతీతం అని చెప్పవచ్చు.దీంతో డిజిటల్ అసిస్టెంట్ పనులును వెల్ఫేర్ అసిస్టెంట్ లు వచ్చీ రానట్లుగా చేయటంతో ప్రజలుకు తిప్పలు తప్పటం లేదు. దీనికి తోడు సచివాలయంలో ఉన్న కంప్యూటర్లు కు సిగ్నల్స్ లేక ఒక రోజు చేయవలసిన పని నెలలు తరబడి చేయవలసి వస్తుందని సిబ్బంది వాపోతున్నారు.కాబట్టి ప్రభుత్వం స్పందించి డిజిటల్ అసిస్టెంట్ ను నియమిస్తూ,కంప్యూటర్లు కు సిగ్నల్స్ ను సచివాలయం పరిధిలో అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అర్జీలు రీ ఓపెన్ కాకుండా సమస్యలకు పరిష్కారం చూపాలి

కలెక్టర్ డా.బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ భవనం లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, డి ఆర్ ఒ శ్రీనివాసమూర్తి , డిప్యూటీ కలెక్టర్ లు వెంకటేశ్వర రావు, ప్రమీలా గాంధీ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అర్జిల పరిష్కారం పై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్దిత గడువు లోగా పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. అర్జీలు రీ ఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమం అమలుపై ఉన్నతాధికారుల ఆదేశాలను అమలు చేయాలని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్. అర్జీల పరిష్కారంలో, ఉన్నతాధికారుల ఆదేశాల అమలులో కొంతమంది జిల్లా అధికారులు అలసత్వం వహిస్తున్నారని, అర్జీలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని తెలియజేసారు. జిల్లా అధికారులు వారి శాఖలకు సంబందించిన అర్జీల పరిష్కార స్థితిపై రోజువారీ సమీక్ష నిర్వహించుకోవాలన్నారు. పి.జి.ఆర్.ఎస్.కార్యక్రమంలో ప్రజలు సామాజిక, వ్యక్తిగత అంశాలపై 198 అర్జీలు అందజేశారు. వాటిలో రెవిన్యూ శాఖకు 73, డి.ఆర్.డి.ఎ. కు 51, విద్యాశాఖకు 12, మునిసిపల్ శాఖకు 10, జిల్లా పంచాయతి కి 8, విద్యుత్ శాఖకు 7, ఇతర శాఖలకు సంబందిచి 37 అర్జీలను ప్రజలు అందజేశారు.

హామీలు అమలు చేసే వరకు పోరాటం

సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ

విశాలాంధ్ర-గుర్ల : కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేవరకు పోరాటం చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ అన్నారు. మండల కేంద్రంలో స్థానిక ప్రెస్ క్లబ్ వద్ద ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. సిపిఐ రాష్ట్ర మహాసభలు ఈనెల 20 నుంచి 25 వరకు ఒంగోలులో నిర్వహించినట్లు ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. టిడిపి నేతలు గతంలో స్మార్ట్ మీటర్లు వద్దని చెప్పారని. ఇప్పుడు అవే స్మార్ట్ మీటర్లు బిగించి ప్రజలపై అదనపు విద్యుత్ బిల్లులు బాదుతున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు స్మార్ట్ మీటర్లు పై సిపిఐ పోరాటం చేస్తుందన్నారు.

స్నేహితుల దినోత్సవంలో విషాదం

స్నానానికి వచ్చి జాగరం గెడ్డవద్ద యువకుడు మృతి

స్నేహితుని మరణంతో శోకసంద్రంలో తోటి స్నేహితులు

నదిలో బైటపడిన లక్ష్మణరెడ్డి మృతదేహం

లక్ష్మణ రెడ్డి ఫైల్ ఫొటో

విశాలాంధ్ర-జామి: వారంతా ఒకే ప్రాంతానికి చెందిన 9మంది స్నేహితులు. స్నేహితుల దినోత్సవం రోజున అందరూ కలిసి సరదాగా గడుపుదామని నిర్ణయించుకున్నారు. జామి మండల కేంద్రానికి సమీపంలో ఉన్న వాటర్ ఫాల్స్గా ప్రసిద్ధి చెందిన జామి ఆనకట్టవద్దకు ఆదివారం సాయంత్రం వచ్చారు. ఆడారు.. పాడారు. సరదాగా గడుపుతున్న సమయంలో అందరూ స్నానానికి దిగారు. అందరూ ఒక చోట స్నానం చేస్తున్న సమయంలో ఒకరు మాత్రం ప్రమాదకరంగా ఉన్న బురదగుంటలో దిగాడు. అంతే లోతైన ఈప్రాంతంలో కూరుకుపోయాడు. దీంతో ఒక్కసారిగా ఈప్రాంతమంతా హాహాకారాలతో నిండిపోయింది. స్నేహితుల దినోత్సం కాస్తా విషాదకర ప్రయాణంగా మారిపోయింది. వివరాల్లోకి వెలితే..

విశాఖ జిల్లా ఆనందపురం మండలంలోని బొడ్డపాలెంకు చెందిన తొమ్మిది మంది యువకులు ఆదివారం సాయంత్రం జామి ఆనకట్టవద్దకు స్నానానికి వచ్చారు. వీరిలో సాడి లక్ష్మణరెడ్డి(35) అనే యువకుడు మాత్రం మరో యువకునితో కలిసి నదిలో మరో ప్రాంతంలో దిగాడు. ఈసమయంలో స్థానికంగా ఉన్న కొందరు వద్దని వారించినా వినిపించుకోకుండా దిగారు. అయితే లక్ష్మణ రెడ్డి దిగిన అనంతరం అక్కడ ఊబిలో చిక్కుకుపోయాడు. ఎంత సేపటికి బైటకు రాకపోవడంతో స్నేహితులు ఆందోళన చెందిన కుటుంబసభ్యులకు సైతం సమాచారం అందించారు. ఈవిషయంలో పోలీసులకు సమాచారం అందడంతో వెంటనే సంఘటనా స్థలానికి వచ్చి గత ఈతగాళ్ళతో వెతికించినా పలలితం లేకపోయింది. చివరకు ఎస్డిఆర్ఎఫ్ బృందాన్ని రప్పించారు. వారంతా వెతికినా చీకటి పడడంతో ఫలితం లేకపోయింది. సోమవారం ఉదయం ప్రయత్నించి చివరకు ఆయన మృతదేహాన్ని బైటకు తీసుకువచ్చారు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు తెలిపారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు జామి పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెవెన్యూ పోలీసు శాఖల నిర్లక్ష్యం..

గతంలో ఈప్రాంతాన్ని నిషేదిత ప్రాంతంగా ప్రకటించారు. గతంలో తహశీల్దార్గా హేమంత్కుమార్ ఉన్న సమయంలో ఒక విఆర్వో లేదా ఒక విఆర్ఎతో కూడిన బృందాన్ని షిప్టుల వారీగా పహారాకు నియమించారు. అలాగే పోలీసులలో ఒకరిని ఇక్కడ గస్తీకి వినియోగించేవారు. ఏడాదిన్నర పాటు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా కాపాడగలిగారు. కానీ ఇప్పుడు ఈరెండు శాఖలు పూర్తిగా నిర్లక్ష్యం వహించాయి. దీంతో పర్యాటకులు విచ్చలవిడిగా ఇక్కడకు వస్తున్నారు. ఇప్పటికైనా తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే భవిష్యత్లో మరిన్ని మరణాలు చూడాల్సి వస్తుందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు.

సీతం కళాశాలలో బిబిఏ మొదటి సంవత్సరం ప్రారంభం

విశాలాంధ్ర -విజయనగరం టౌన్: సత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ (సీతం), మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో బిబిఏ మొదటి సంవత్సరం ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి సీతం కళాశాల కరస్పాండెంట్ & సెక్రటరీ డా.బొత్సా ఝాన్సీ లక్ష్మి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజినెస్ రంగంలో ముందుకు సాగేందు కు విద్యతో పాటు నైపుణ్యాల అభివృద్ధి ఎంతో కీలకమన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన డా. పి. శ్రీదేవి (అసిస్టెంట్ ప్రొఫెసర్, కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగం, జేఎన్టియూ గురజాడ) విద్యార్థులకు వాణిజ్య విద్య ప్రాధాన్యత, నైపుణ్య ఆధారిత అభ్యాసంపై ప్రసంగించారు. మార్కెట్ అవసరాల ప్రకారం విద్యార్థులు తమను తాము తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించేందుకు దృఢ సంకల్పం, క్రమశిక్షణ అవసరమని చెప్పారు. విజయం సాధించాలంటే బలమైన విద్యాపునాది అవసరమని వివరించారు. ప్రిన్సిపాల్ డా.డి.వి. రామమూర్తి కళాశాలలో అందుబాటులో ఉన్న నాణ్య మైన బిజినెస్ ఎడ్యుకేషన్, శిక్షణా విధానాల గురించి వివరించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన కోర్సు శ్రేణులు విద్యార్థులకు ఉత్తమ అవకాశాలు కల్పిస్తున్నాయని తెలియజేశారు. మేనేజ్మెంట్ స్టడీస్ విభాగాధిపతి డా.ఎస్.వరూధిని కోర్సు నిర్మాణం, ముఖ్యమైన పాఠ్యాంశాలు, ప్రాజెక్ట్లు, ఇంటర్న్షిప్ అవకాశాల గురించి వివరించారు. కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందిస్తున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

యాప్ లు రద్దు చేసి, కొత్త సెల్ఫోన్లు ఇవ్వాలి

పాత సెల్ఫోన్లు సిడిపిఓకి అంగన్వాడీలు అప్పగింత

విశాలాంధ్ర-బొబ్బిలి: ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద యాపులు రద్దు చేసి ,కొత్త సెల్ ఫోన్లు ఇవ్వాలని పాత సెల్ఫోన్లు సిడిపిఓ కి అప్పగించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు లీడర్ అధ్యక్ష కార్యదర్శి బి నిర్మల జె కామేశ్వరి సెక్టార్ లీడర్లు మాట్లాడుతూ ప్రభుత్వం 2జీబి సెల్ ఫోన్ లో పెట్టిన యాప్లు పని చేయవు, చార్జింగ్ పనిచేయదు. నెట్వర్క్ పనిచేయక అంగన్వాడీలు అనేక అవస్థలు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. సిఐటీయు జిల్లా అధ్యక్షులు పి. శంకర్రావు మాట్లాడుతూఈ సెల్ ఫోన్లు పనిచేయకపోవడం వలన అధికారులు ఒత్తిడి వలన పెరాలసిస్ అనేక రకాల టెనెక్షన్కి గురై జబ్బులు పడుతున్నారని ఆవేదన వ్యక్తపరి చారు. గత ప్రభుత్వంలో 42 రోజులు సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు నేటి ప్రభుత్వం అమలు చేయకపోవడం దారుణమని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ప్రభుత్వం ఇచ్చిన సెల్ఫోన్లతో వర్క్ చేయమని తేల్చి చెప్పారు.

బాబు షూరిటీ-మోసం గ్యారంటీ ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ను గుర్తుకు తెస్తూ...రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణం లో పురపాలక సంఘం పరిధిలో గల 15వ వార్డులో మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు పట్టణ వైసీపీ నాయకులతో కలిసి చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు గుర్తుకు చేస్తూ చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు,వార్డు ఇంచార్జ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోళగాన రమాదేవి,వైసీపీ సీనియర్ నాయకులు ఇంటి గోపాలరావు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE II ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VISAKHAPATNAM
O.S.1109/2022

Between:
M/s. Lakshmi Finance Private Limited, Rep. by its Special Power of Attorney Holder Kondra Anand ...Plaintiff

And
Sri Biddika Raju & another ...Defendants

SUMMONS

To,
D-1: Sri Biddika Raju,
S/o Biddika Buddadu, Aged 48 years, R/at C-21, Kidavayi (Village), Kurapam (Mandal), Near Church, Vizianagaram-535534.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **20-08-2025** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **20-08-2025 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, ex-parte as per law.

(By Order of the Hon'ble Court)
TULALA VENKATESWARA RAO & KURUMUJI KOTESWARA RAO
Advocates, Visakhapatnam-02.

లెప్రసీ వ్యాధిపై శిక్షణ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లాలో ఉన్న పి.హెచ్.సి, యూ.పి.హెచ్.సిల వైద్యాదికారులకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయములో డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఎస్ జీవన రాణి ఆధ్వర్యంలో లెప్రసీ వ్యాది పట్ల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లెప్రసీ కార్యక్రమము పై ప్రజలలో అవగాహన కల్పించి వ్యాదిగ్రస్తులను ముందుగానే కనిపెట్టాలన్నారు. ఈ వ్యాధిపట్ల సమాజములో వివక్ష లేకుండా చూడాలని కోరారు. జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబి అధికారి డా. కె.రాణి మాట్లాడుతూ వైద్యాదికారులకు లెప్రసీ నిర్మూలన లక్ష్యాలను,

ప్రగతిని వివరించారు.అనంతరం డి ఎన్.ఎం.ఓ డా. అర్చన దేవి, లేప్రా సొసైటీ సహకారం తో వైద్యాదికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమములో లెప్రసీ, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

బాధితుల సమస్యలను చట్టపరిధిలో తక్షణమే పరిష్కరించాలి

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ సోమవారం నిర్వహించారు.జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగావిని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు వివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్టపరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ 32 ఫిర్యాదులను స్వీకరించారు. ఆయాఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 15, కుటుంబ కలహాలకు సంబంధించినవి 2, మోసాలకు పాల్పడినట్లు 1,ఇతర అంశాలకు సంబంధించినవి 14 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవమైనట్లయితే చట్ట పరిధిలో చర్యలుచేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, 7 దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను నివేదిక రూపంలో జిల్లాపోలీసు కార్యాలయానికి పంపాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, డిసిఆర్బి సిఐ బి.సుధాకర్, ఎస్ఐ రాజేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

చెరువు ఆక్రమణలను తొలగించండి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : రాయి వాని చెరువు ఆక్రమణలు తొలగించాలని మండలంలోని పోతనపల్లి, కృష్ణాపురం రైతులు సోమవారం తాసిల్దార్ శ్రీనివాసరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రాయివాని చెరువు ఆక్రమణ వలన తమ పొలాలకు దారి లేకుండా పోయిందని అదేవిధంగా చెరువు గర్భం ఆక్రమణ వల్ల సాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని చెరువును సర్వే చేసి హద్దులు నిర్ధారించి రైతులు మల్లు వద్దకు వెళ్లేందుకు ఉన్న దారిని యధావిధిగా కల్పించాలని కోరమన్నారు ఈ కార్యక్రమంలో చొక్కాకుల ఏరి నాయుడు, పైల శ్రీను, నారాయణ, సత్యారావు, సూరిబాబు పాల్గొన్నారు.

అంగన్వాడీలు సెల్ ఫోన్లు అప్పగింత

విశాలాంధ్ర - గజపతినగరం : గజపతినగరం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో సోమవారం సాయంత్రం ప్రాజెక్ట్ ఆఫీసు వద్ద సిఐటియు ఆధ్వర్యంలో సిడిపిఓ కు అంగన్వాడీలు 2022లో సెల్ ఫోన్లు ఇచ్చిన వాటిని ఫోన్లో యాప్లు ఎక్కువ ఉండటం వల్ల ఫోన్లు పనిచేయడం లేదని రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు ఫోన్లు ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు ఎం సుభాషిని, జ్యోతి ఆధ్వర్యంలో సూపర్వైజర్లకు ఫోన్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సెక్టార్ లీడర్లు మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్యాప్టో డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి

వైసీపీ ఉపాధ్యాయ విభాగం జిల్లా అధ్యక్షులు మరిచెర్ల గంగారావు

విశాలాంధ్ర - వంగర : ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలపై ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటాన్ని గుర్తించి వారి ప్రధానమైన 18 డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని వైయస్సార్సీపి ఉపాధ్యాయ విభాగం జిల్లా అధ్యక్షులు మరి చర్ల గంగారావు డిమాండ్ చేశారు. సోమవారం నాడుమండలంలో వీవీఆర్పేటలో ఆయన మాట్లాడారు. బోధనేతర కార్యక్రమాల నుంచి ఉపాధ్యాయులను మినహాయించి, ఉపాధ్యాయులను తరగతి గదికి పరిమితం చేయాలని, అలాగే బదిలీ అయిన ఉపాధ్యాయులకు తక్షణమే జీతాలు చెల్లించేలా ఏర్పాట్లు చేయాలని కోరారు. అంతే కాకుండా ఏకీకృత సర్వీస్ కు సంబంధించిన జీవో 73, 74, 75,లను అమలు చేసి, ఆ ప్రకారము ఉమ్మడి సీనియార్టీ జాబితా ప్రాప్తికి ఉపాధ్యాయులను ఎంఈఓలుగా, డీఈవోలుగా పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు అవకాశాలు కల్పించాలని, సీనియార్టీనే ప్రాతిపదికగా పదోన్నతులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలని, ఇప్పటికే ఉద్యోగ ఉపాధ్యాయులకు బకాయి పడిన 25 వేల కోట్ల బకాయిలను తక్షణమే చెల్లించాలని 12వ పి.ఆర్.సి నియమించాలని, మధ్యంతర భృతి ఇవ్వాలని, సమస్యలను పరిష్కరించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఆయన అన్నారు. తక్షణమే ఫ్యాప్టోతో చర్చలు జరపాలని ఆయన కోరారు.

అంగన్వాడీలో ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలి

సిఐటియు నగర అధ్యక్షులు జగన్ మోహన్‌రావు

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : అంగన్వాడి కేంద్రాల్లో ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేసేంతవరకు పోరాటం చేస్తామని సిఐటియు నగర అధ్యక్షులు ఏ.జగన్మోహన్‌రావు అన్నారు. సోమవారం సాయంత్రం విజయనగరం అర్బన్ ఐసిడిఎస్ సిడిపిఓ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం సెల్ పోన్‌లు ఇచ్చేందుకు వెళ్లిన అంగన్వాడీలు సెల్ ఫోన్లు తీసుకోవడానికి నిరాకరించారు.ఈ సందర్భంగా జగన్మోహ్రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్ 2జి కాగా ఈ ఫోన్ వల్ల ఎఫ్ ఆర్ ఎస్ అవ్వడం లేదన్నారు. లబ్ధిదారులకు ఫోటో క్యాప్చర్, ఓటిపి, ఎఫ్ ఆర్ ఎస్, ద్వారానే సరుకులు ఇవ్వాలని పెట్టిన నిబంధనం అమలు చేయడం వల్ల అంగన్వాడీలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒకేసారి రావడంలేదని నెట్ సిగ్నల్స్ లేకపోవడం సర్వర్ పనిచేయక పోవడం వలన లబ్ధిదారులందరూ ఇబ్బందులు పడుతున్నారన్నారు ఏపీ అంగన్వాడీ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బి పైడ్రాజు మాట్లాడుతూ ఈ ఫోన్లో వలన అంగన్వాడీలు మానసిక ఒత్తిడి హాస్పటల్ పాలవు తున్నారన్నారు .అంగన్వాడి సెంటర్లో హాజరు లబ్ధిదారులు ఆహార పంపిణీ,రికార్డులు రాసిస్తామని తెలిపారు. ఇచ్చిన ఫోన్లు వాసన్ ట్రాకర్ బాల సంజీవని ,యాప్ అమలకు ఫోన్ లు సపోర్ట్ చేయడం లేదన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఎఫ్ఆర్ ఎస్ చేయలేమని కొత్త ఫోన్లు కొత్త ట్యాబ్లు ఇచ్చేంతవరకు రికార్డులు పనులు చేస్తామని స్పష్టం చేశారు .ఈ కార్యక్రమంలో విజయనగరం అర్బన్ ప్రాజెక్ట్ కార్యదర్శి కే ప్రభావతి, అధ్యక్షురాలు సునీత, మంగ లక్ష్మి, స్వాతి, రాజీ సరస్వతి ,తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కవచం శక్తి (ఎస్.ఓ.ఎస్) మొబైల్ యాప్

మహిళా పిఎస్ డీఎస్పీ ఆర్.గోవిందరావు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపిఎస్ అదేశాలతో విజయనగరం పట్టణంలోని సెయింట్ మీరు హై స్కూల్ విద్యార్థినులకు శక్తి యాప్ పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి ఆర్. గోవిందరావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ విద్యార్థినులకు (ఎస్.ఓ.ఎస్) మొబైల్ యాప్ ఏ విధంగా డౌన్లోడ్ చేయడం, దాని పని తీరును గురించి క్షుణ్ణంగా వివరించారు. మహిళల మొబైల్ ఫోనులో శక్తి యాప్ నిక్షిప్తమై ఉంటే ఆపద సమయాల్లో రక్షణగా ఉంటుందని, ఒక కుటుంబ సభ్యుడు మీకు తోడు ఉన్నట్లేనన్నారు. ఆపద సమయాల్లో శక్తి యాప్ లోని ఎస్.ఓ.ఎస్. బటన్ ను ప్రెస్ చేసినట్లయితే క్షణాల్లో పోలీసు బృందంమీరున్న ప్రాంతానికి చేరుకొని, రక్షణగా నిలుస్తారన్నారు. మహిళల భద్రతకు ఈ యాప్లో సేఫ్ ట్రావెల్ ఆప్షన్ ఉందని, మహిళలు ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తుల వాహనాలు, ఆటోల్లో ప్రయాణించినపుడు సేఫ్ ట్రావెల్ ఆప్షన్పై క్లిక్ చేసి, చేరుకోవాల్సిన ప్రాంతాన్ని నమోదు చేస్తే, వారు సురక్షితంగా గమ్య స్థానానికి చేరుకొనేంత వరకు వారి ప్రయాణంపై పోలీసులు నిఘా పెడతారన్నారు. 18సం.లు నిండకుండాఅమ్మాయిలు ఇష్టపూర్వకంగా వ్యవహరించినా, వేధించినా, వెంటపడినా పోక్సో చట్టం క్రింద నేరంగానే పరిగణిస్తారన్నారు. ఈ తరహా నేరాల్లో నిందితులుగా ఉన్న వ్యక్తుల జీవితాల పూర్తిగా నాశనమవుతాయని, నేరం నిరూపణ అయితే 10 నుండి 25 సం.లు వరకు జైలుజీవితం అనుభవించాల్సి వస్తుందన్నారు. కావున, విద్యార్థులు ఎటువంటి ప్రలోభాలకు, ఆకర్షణలకు లోనుకావద్దన్నారు. అలాగే ప్రతి పాఠశాలలో చురుకుగా వుండే విధ్యార్థులు మరియుఉపాధ్యాయులతో శక్తి వారియర్ టీమ్ను ఏర్పాటు చేయాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. విద్యార్థినులకు విద్యతో పాటు స్వీయ రక్షణ మెలుకువలు కూడా నేర్పించాలన్నారు. విద్యార్థులు గంజాయి, ఇతర మత్తు, మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దని, జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. గంజాయి గురించిన సమాచారం ఏదైనా తెలిస్తే డయల్ 100/112 కు లేదా 1972 కు గాని వెంటనే తెలియజేయాలని విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో మహిళా పోలీసు స్టేషన్ ఎస్ఐ శిరీష, వన్ స్టాప్ సెంటర్ స్టాఫ్, శక్తి బృందం కానిస్టేబుళ్ళు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మైన్స్ లీజులను పునరుద్ధరించాలి

విశాలాంధ్ర - గరివిడి : దేవాడ మైన్స్ గుర్ల మండలం సదానంద పురం మైన్స్ లీజులను పునరుద్ధరించి వెయ్యి మంది కార్మికుల ఉద్యోగ భద్రత కాపాడాలని ఈరోజు గరివిడి తాసిల్దార్ ఆఫీస్ దగ్గర గరివిడి డివిజన్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. అనంతరం తాసిల్దార్ గారికి మెమ రాండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు టీవీ రమణ సిఐటియు విజయనగరం జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు ఏ గౌరీ నాయుడు సిఐటి నాయకులు జై విశ్వనాథరాజు మైన్స్ నాయకులు అప్పలనాయుడు సన్యాసినాయుడు పాపి నాయుడు సాంబ పాల్గొనడం జరిగింది.

మేజర్ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి

మేజర్ పంచాయతీఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : మేజర్ పంచాయతీ కార్మికులకు బకాయి జీతాలు,ధరలకు అనుగుణంగా 26 వేల రూపాయలు జీతం, గ్లౌజులు, షూస్, యూనిఫామ్స్,రక్షణ పరికరాలు ఇవ్వాలని సిఐ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు వి.లక్ష్మి డిమాండ్ చేశారు ఈ మేరకు సోమవారం పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించిఅనంతరం డిఆర్ఓ శ్రీనివాసరావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు వి.లక్ష్మి మాట్లాడుతూ పంచాయతీలను పరిశుభ్రంగా ఉంచు తున్న పంచాయితీ కార్మికులకు జీతాలు బకాయిలు ఉన్నాయని. వీరికి ఒక పంచాయతీలో ఒక్కొక్క విధంగా ఉన్నాయని వాటిని కూడా సక్రమంగా చెల్లించడం లేదన్నారు. రోజువారి కుటుంబం సరుకులు, ఇతర అవసరాలు గడవాలంటే అప్పులు కూడా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం గ్లౌజులు, యూనిఫామ్, షూస్, పనిముట్లు, రక్షణ పరికరాలు, ఇవ్వడంలేదని నిత్యం పేరుగు తున్న ధరలకు అను గుణంగా జీతం 26000 రూపాయలకు వెంటనే పెంచాలన్నారు. ఈ కార్య క్రమంలో పంచాయితీ యూనియన్ నాయకులు కోటేశ్వరరావు, జనార్దన్, భవానీ, శ్యామల, వెంకట్, భాస్కర్రావు, పైడిరాజు, సంతోష్, రాంబాబు, కృష్ణ, అప్పన్నబాబు, రమణ, నాగ పాల్గొన్నారు.

గుర్రపు డెక్కను తొలగించాలి

బర్రి చిన్నప్పన్న

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : మద్దువలస గొర్లి శ్రీరాములు నాయుడు రిజర్వాయర్లో వున్న గుర్రపుడెక్కను తొలగించాలని జిల్లా మత్స్యకార సహకార సంఘం అధ్యక్షులు బర్రి చిన్నప్పన్న అన్నారు. సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగర మండలంలో మద్దువలస గొర్లి శ్రీరాములు నాయుడు రిజర్వాయర్ వద్ద విపరీతముగా గుర్రపుడెక్క ఉందని, దానివలన స్థానిక మత్స్యకార కటుంబీకులు సుమారు 500 కుటుంబాలు వారు జీవనోపాధి కోల్పోతు న్నారన్నారు. వెంటనే ఇరిగేషన్ డిపార్టుమెంటు అధికారులకు తెలియజేసి దానిని వెంటనే తొలగించే ఏర్పాట్లు చేయాలన్నారు. గతంలో ఈ గుర్రపు డెక్క వల్ల మత్స్యకారులకు గతంలో అనేక ప్రమాదాలు గురి అయ్యారన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు

జర్నలిస్టులు డిమాండ్లు పరిష్కరించాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జర్నలిస్టులు సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఉన్న గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించి,అనంతరం జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు.ధర్నాను ఉద్దేశించి ఏపీడబ్ల్యుజెఎఫ్ జిల్లా అధ్యక్షులు కె రమేష్‌నాయుడు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల కోకొల్లలుగా ఉన్నాయన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప మా గురించి పట్టించుకునే వారు లేరన్నారు. పరిష్కారం జర్నలిస్టుల ఇంటిస్థలాల కేటాయింపు, మీడియా కమిటీ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులకు వయసుతో ప్రమేయం లేకుండా పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మాస పత్రికప్రచురణ పునరుద్ధరణ చేయాలన్నారు. సమాచార శాఖను బలోపేతం చేయాలి,అక్రిడేషన్లు జారీ చేయాలి,జర్నలిస్టులు అందరికీ రాయితీపై ఆంధ్రప్రదేశ్లో ప్రయాణ సౌకర్యం కల్పించాలనీ డిమాండ్ చేశారు.జర్నలిస్టులు కమిటీ ఏర్పాటు చేయాలి,మీడియా అకాడమికిగవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలన్నారు. జర్నలిస్టులకు అవార్డులు ప్రకటించాలి,ఉద్యోగ భద్రత, కార్మిక బీమా సదుపాయం వర్తింప చేయాలి,ఆరోగ్య భీమా పై సమీక్ష,వృద్ధాశ్రమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు .అనంతరం వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ అంబేద్కర్ కి అందజేశారు.ధర్నాలో ఫెడరేషన్ నాయకులు బూరాడ శ్రీనివాసరావు(ఎబిఎన్), యుగంధర్ (సాక్షి), విజయలక్ష్మి, (ఏ ఎన్ఐ) చానల్ సునీతారెడ్డి (ఎం ఎం మీడియా) నాగరాజు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

సెల్ ఫోన్లులో పనులు చేయవు

అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వి.లక్ష్మి డిమాండ్

విశాలాంధ్ర - బాడంగి : విధి నిర్వహణలో సెల్ఫోన్లో వినియోగం వల్ల కొల అవస్థలకు గురవుతున్నమని కావున సెల్ ఫోనులో విధులను నిర్వహించలేమని అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వి లక్ష్మి అన్నారు. బాడంగి సిడిపిఓ ఆఫీస్ను సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు ముట్టడి కార్యక్రమాన్ని సోమవారం ఆమె ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి సెంట్రల్ నిర్వహణకు ఇచ్చిన ఫోన్లు పోషణట్రాకరు, బాల సంజీవని యాప్ అమలకు ఫోన్లు సపోర్ట్ చేయడం లేదని, లబ్ధిదారులకు ఫోటో క్యాప్చర్, ఓటిపి, ఎఫ్ ఆర్ ఎస్ ద్వారానే సరుకులు ఇవ్వాలని పెట్టిన నిబంధన అమలు చేయటానికి అంగన్వాడీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సరుకులన్నీ ఒక్కసారిగా రావటం లేదు, నెట్ సిగ్నల్ లేకపోవడం, సర్వర్ పనిచేయకపోవడం వలన లబ్ధిదా రులందరూ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున అన్ని యాప్లు కలిపి ఒక యాప్ గా మార్పు చేయాలని, ఎఫ్ ఆర్ ఎస్, ఇన్, అవుట్ రద్దు చేయాలని, సెంటర్ నిర్వహణకు 5 జీ నెట్ కలిగిన ట్యాబ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఫోన్లో వలన అంగన్వాడీలు మానసిక ఒత్తిడిగా గురై హార్ట్ ఎటాక్లో వచ్చి హాస్పటల్ పాలో అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కావున ఆగస్టు 4 వ తేదీన సిడిపిఓ ఆఫీసులో ఫోన్లన్నీ తిరిగి ఇస్తామని, ఆగస్టు 5వ తేదీ నుండి ఆన్లైన్ వరకు చేయలేమని తెలియజేస్తున్నామని అన్నారు. అంగన్వాడి సెంటర్లోని ఆయన హాజరు, లబ్ధిదారులు ఆహార పంపిణీ అన్నియు రికార్డులు రాస్తామని తెలియజేస్తున్నాము. ప్రధానమంత్రి మాతృ వందనం పథకం నీ కొత్తగా అంగనవాడీలుకు ఇవ్వద్దన్నారు. అంగన్వాడీలకు ఈ వేతనాలు పెంచాలని కోరారు. గ్రాడ్యుటీ ఆయన జీవోలో మార్పులు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వి.లక్ష్మి, సిఐటియు జిల్లా నాయకులు బి.శ్రీను అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బాడంగి ప్రాజెక్టు. రవణమ్మ ,లక్ష్మి, అరుణ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆసుపత్రులలో ధరల పట్టిక పెట్టాలి

డీఎం & హెచ్ఓ ఎస్.జీవనరాణి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లాలో ఉన్న ప్రైవేట్ హాస్పిటల్స్, నర్సింగ్ హెూమ్స్, క్లినిక్స్, ల్యాబ్స్, స్కాన్ సెంటర్లు తప్పనిసరిగా టారిఫ్ రేట్లను(ధరల పట్టిక) పెట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఎస్.జీవనరాణి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ హాస్పిటల్ తీసుకుంటున్నటువంటి ప్రైస్ యొక్క వివరాలను పూర్తిగా అందరికీ కనబడే విధంగా ప్రదర్శించాలని (డిస్ప్లే చేయాలని) అలాగే జిల్లాలో గల స్కాన్ సెంటర్ వారందరూ కూడా పి.సి.పి.ఎన్.డి.టి చట్టం 1994 ను అనుసరించి ఐజని బోర్డులను స్కాన్ సెంటర్ బయట వేచియుండు గది నందు స్కాన్ రూమ్ లోపల తప్పనిసరిగా డిస్ప్లే చేయాలన్నారు. లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం అనేటువంటి బోర్డులను ఇంగ్లీష్, తెలుగులో ప్రచురించి ప్రదర్శించాలని మరియు ప్రతీ హాస్పిటల్ నకు ఫైర్ ఎన్ఓసి తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు.

లైబ్రరీ బుక్స్ పంపిణీ

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో జగన్నాధవలస గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు గర్భాపు శాంతకుమార్ అన్నయ్య స్వర్గీయ గర్భాపు పుష్పనాథం 5వ వర్ధంతి సందర్భంగా 150 లైబ్రరీ బుక్స్ పెరుమాలి మోడల్ స్కూల్ వారికి ఇవ్వడం జరిగిందది. లైఫ్ ట్రీస్ అనే స్వచ్ఛంద సమస్త ఏర్పాటు చేసి 30 మంది వాలంట్రీలు సహకారంతో విజయ నగరం పట్నంలో గ్రీన్ ట్రీస్ అధ్యక్షలు గర్భాపు పుష్పనాథం ఆధ్వర్యంలో వేలకొలది మొక్కలు నాటడం జరిగింది. ఆయన జ్ఞాపకార్దాం ఈ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూలు ప్రిన్స్ పాల్ జ్యోతిలక్ష్మి, గాయత్రి మేడం, ఏ పి ఎం ఎస్ చైర్మన్ అద్దూరి రామినాయుడు, టీడీపీ నాయకులు సాగిరాజు జగన్నాధరాజు, పాఠశాల విద్యార్థులు, బుక్స్ వితరణ చేసిన గర్భాపు శాంత కుమార్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఆందోళన చెందొద్దు

విశాలాంధ్ర - దెంకాడ : అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ కు సంబంధించిన డబ్బులు రైతుల ఖాతాలో ఆగస్టు 2 నుండి వేయడం ప్రారంభమైంది. ఈ ప్రక్రియ ఇంకా వారం రోజుల కొనసాగే అవకాశం ఉంది.. కావున రైతులెవరు తొందర పడవద్దని మండల వ్యవసాయ అధికారిని టీ సంగీత తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకములో డబ్బులు జమకాని రైతులు సమీప రైతు సేవా కేంద్రంలో రైతు యొక్క వన్ బి, ఆధార్ కార్డు జిరాక్స్ మరియు ఫోన్ నెంబరు ఇవ్వాలని తెలిపారు .అలాగే వరికి సంబంధించి పంట ఇన్సూరెన్స్ ఆగస్టు 15 లోపు చేసుకోవాలని తెలిపారు.

సత్య డిగ్రీ & పీజీ కళాశాలలో ముగిసిన వర్క్ షాప్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో నాంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థినుల కోసం వారం రోజుల పాటు ఎంప్లాయబిలిటీ, సాఫ్ట్ స్కిల్స్పై వర్క్‌షాప్ సోమవారంతో ముగిసింది.ఈ శిక్షణా కార్య క్రమాన్ని నాంది ఫౌండేషన్ ట్రైనర్ గౌతం శంకర్ విద్యార్థులతో ప్రాక్టీస్, ఇంటరాక్టివ్ సెషన్స్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థినులు తమ వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ నైపుణ్యాలు, టీమ్ వర్క్ మొదలైన అంశాలలో శిక్షణ ను పొందారు. ఈ కార్యక్రమంలో కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులు ఈ వర్క్ షాప్ లో నేర్చుకున్న అంశాలు ప్రాక్టీస్ చేసి నైపుణ్యాలు అభివృధి చేసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి మాట్లాడుతూ విద్యార్థులు నేర్చుకున్న విషయాలను ఆచరణలో పెట్టి మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరారు. ట్రైనర్ కె గౌతం శంకర్, నాంది ఫౌండేషన్ కు కళాశాల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ప్లేస్మెంట్ ఆఫీసర్ లెఫ్టినెంట్ ఎం.ఉదయ్ కిరణ్, ఏపిఎస్ ఎస్‌డిసి కోఆర్డినేటర్ తరుణ్ పట్నాయక్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమం పై విద్యార్థులు మాట్లాడుతూ ఈ శిక్షణ తమకు ఎంతో ఉపయోగ పడుతుందని దీనిని వినియోగించుకొని భవిష్యత్‌లో మంచి అవకాశాలు పొందుతామని అభిప్రాయాన్ని తెలియజేశారు.

ప్రధమ చికిత్సపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర - రాజాం : రాజాం జీఎంఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న ఎన్సిసి జోనల్ క్యాంప్ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం, విజయనగరం సంయుక్త ఆధ్వర్యంలో ప్రధమ చికిత్స మరియు సిపిఆర్‌లపై శిక్షణ ఇచ్చారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా స్పందించాలి, పాముకాటు, రోడ్ యాక్సిడెంట్లు, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రధమ చికిత్స శిక్షకులు గొలివి. రమణ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి కొత్త సాయి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఈ సమాజం ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ప్రధమ చికిత్సపై అవగాహన ఉండాలని, మరియు ఆపద సమయంలో ప్రాణాలు కాపాడాలని కోరినారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు పెంకి చైతన్య కుమార్, డిస్ట్రిక్ట్ ఫీల్డ్ ఆఫీసర్ మన్మధరావు,నంది ఉమా శంకర్, ఎన్సిసి కల్నల్ శశాంక్ కుష్వా, ఏవో ప్రదీప్ కృష్ణన్ మీనన్, మేజర్ మహేష్, కెప్టెన్ పోలీనాయుడు, రవికుమార్, ఉగాది తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై యువత అప్రమత్తంగా ఉండాలి : ఇన్చార్జి వీసీ ప్రొ.తంత్రవాహి శ్రీనివాసన్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం విశ్వ విద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల సైబర్ సెక్యూరిటీ వర్క్ షాప్ సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ తంత్రవాహి శ్రీనివాసన్ పాల్గొని ప్రసంగిస్తూ, డిజిటల్ యుగంలో వ్యక్తిగత, సంస్థాగత డేటాను సురక్షితంగా కాపాడుకోవడం ఎంతో కీలక మన్నారు. ఫిషింగ్, హ్యాకింగ్, డేటా లీకేజెస్ వంటి సైబర్ మోసాల గురించి అవగాహన కలిగి ఉండాలని, బలమైన పాస్‌వర్డు ఉపయోగించడం, సురక్షిత బ్రౌజింగ్ అలవాట్లు అభ్యసించడం అవసరమని సూచించారు. ప్రతి విద్యార్థి, అధ్యాపకుడు, ఉద్యోగి సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇన్చార్జ్ రిజిస్ట్రార్ ప్రొ. జితేంద్ర మోహన్ మిశ్రా మాట్లాడుతూ, సైబర్ దాడులు కేవలం సాంకేతిక అంశాలు కాకుండా, విద్యా సంస్థల నైతికత, పరిపాలన, డేటా గోప్యతపై తీవ్రమైన ప్రభావం చూపుతాయన్నారు. సైబర్ హైజీన్ పాటించడం ద్వారా మాత్రమే సంస్థల డిజిటల్ భద్రతను మెరుగుపర్చగలమని, ప్రతి విభాగం సభ్యుడు నిత్య జీవితంలో ఈ పద్ధతులను అమలు చేయాలని పిలుపునిచ్చారు. వర్క్ షాప్‌లో హైదరాబాద్‌కు చెందిన రాపిడ్ స్కిల్స్ డైరెక్టర్, కో-ఫౌండర్ రోహిత్ తాడికొండ, ట్రైనర్ అమన్ ఎలుగం గారు పాల్గొని, సైబర్ భద్రత, సురక్షిత డిజిటల్ ప్రవర్తన, డేటా రక్షణ మరియు నైతిక ఇంటర్నెట్ వినియోగంపై నైపుణ్యాలను అభివృద్ధి చేసే విధంగా ట్రైనింగ్ కార్యక్రమాలు తెలిపారు. ఈ వర్క్ షాప్ సమన్వయకర్తగా కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా. బొంతు కోటయ్య వ్యవహ రిస్తుండగా, డా. దివ్యా కె,డా.గంగునాయుడు మండల, డా. పిఎస్. లతా, జియాలజీ హెచ్.ఓ.డి డా. సురేష్ బాబు, డా. వెంకటేశ్వర్లు, డా. ప్రమా చటర్జీ, అడ్మినిస్ట్రేటివ్ అధికారి డా.ఎన్.వి.ఎస్. సూర్య నారాయణ, అసిస్టెంట్ లైబ్రేరియన్ డా. నారాయణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

5 మందికి పోలీస్ ఉద్యోగాలు

విశాలాంధ్ర - భోగాపురం : మండలం నుంచి 5 మంది పోలీస్ శాఖలో ఉద్యోగాలకు ఎంపిక కావడం విశేషం. వీరిలో ఒక మహిళా కూడా పోలీస్ కొలువు సంపాదించింది. ఉద్యోగాల కోసం పోటీ తీవ్రంగా ఉండే ఈ రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. అందులోనూ పోలీస్ ఉద్యోగం అంటే ప్రత్యేకమైన పట్టుదల అవసరం. మండలం లోని భోగాపురం గ్రామానికి చెందిన వరుపుల హరీష్ (సివిల్)ముంజేరు గ్రామానికి చెందిన చిలకలపల్లి మురళి (సివిల్), సరివలస గ్రామానికి చెందిన కొల్లి తోట సత్యనారాయణ (సివిల్), సుందర పేట గ్రామానికి చెందిన పడాల సాయికుమార్ (ఏపీఎస్పీ) గరే నందిగం గ్రామానికి చెందిన కాకర్ల రమాదేవి (సివిల్)లు పోలీస్ ఉద్యోగాలు సంపాదించారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే సబ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగాలకు ఎంపిక కావడమే లక్ష్యమని అన్నారు.